తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
శనివారం
14 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :



# డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

**● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ● ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :**
డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్లు జే .అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసిల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని సర్వే చేపట్టాలని, ప్రతి గ్రామానికి/ మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఆయన ద్వారా ఇందిరమ్మ యాప్ లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించా లని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన కొత్తపల్లి మండల స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు

**ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది..**

**రాష్ట్ర దేశ స్థాయిలో రాణించాలి..**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి) :
కొత్తపల్లి మండల స్థాయి సీఎం కప్ 2024 బాలుర విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ , ఫుట్బాల్, యోగ క్రీడాంశాల్లో టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూలు కొత్తపల్లి లో నిర్వహించారు. ఏడు గ్రామాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన జట్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మెడల్స్, మేమొంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈవో అబ్దుల్ అజీం వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా ఆల్ఫోర్స్ చైర్మన్ వి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్. వెంకటరమణ, బి.శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, ఈ. హరీష్, ఎస్. సందీప్ సింగ్, రవి, ఇంద్రజిత్ సింగ్, లింగన్న, ఆర్గనైజింగ్ లక్షమన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు



9

## ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య

8



## మంథని నియోజకవర్గ అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలి

**బెల్ట్ షాపుల రద్దు మాట ఏమైంది?**

**ప్రెస్ మీట్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, (జనంసాక్షి) :**
మంథని నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు శ్వేత పత్రం విడుదల చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో శ్రీధర్ బాబు ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని ఆయన ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

మిగతా 2లో..



## జగిత్యాల అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తా..

**◆ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**జగిత్యాల డిసెంబర్ 14 (జనం సాక్షి బ్యూరో)**
జగిత్యాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 17వ వార్డు జాంభాగ్ లో 5 లక్షలతో డ్రైనేజీ స్లాబ్ మరియు 5వ వార్డులో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డు లో దాదాపు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తామని ,జగిత్యాల పట్టణం లో ఎన్నికల్లో కుల మతాలకు అతీతంగా ప్రతి వార్డు లో తనకు మెజారిటీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జగిత్యాల కాంట్రాక్టర్ ల 10 కోట్ల పాత బకాయిలు రాయికల్ 3 కోట్ల బకాయిలు విడుదల చేయటం జరిగిందన్నారు. 30 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. హైడ్రా ను ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు మంచినీటి పథకాల స్కీం అమలు లో ప్రజా ప్రతినిదులు చొరవ తీసుకోవాలని సూచించారు. జగిత్యాల పరిసర ప్రాంతాలు అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ లు సిరికొండ పద్మ సింగారావు,గుగ్గిళ్ళ హరీష్, ఏ ఈ అనిల్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,చేట్ పల్లి సుధాకర్,రచర్ల విజయ్,లవంగ రాజేందర్, ఎలగందుల రవి, కాత్రోజ్ గిరి, మహేష్, రామ్మోహన్ రావు,రంగు మహేష్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి,కౌన్సిలర్ లు పంబాల రాము,నవీన్,రాము,నాయకులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ సూత్రాలు పాటించడం ద్వారా మాత్రమే మెరుగైన ఉత్పత్తి

## కన్వీనర్ బీ. బైద్యా, ఏరియా జీఎం వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 13 (జనంసాక్షి): ఉద్యోగులందరు రక్షణ సూత్రాలు పాటిస్తేనే మెరుగైన బొగ్గు ఉత్పతిని సాధిస్తామని రక్షణ కన్వీనర్, జీఎం బీ. బైద్య, ఏరియా జీఎం బండి వెంకటయ్యలు అన్నారు. శుక్రవారం ఓసీపీ-3 కృషి భవన్‌లో జరిగిన రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఈ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరము మనం మర్చిపోకుండా గుర్తు చేయుటకు ఒక సమీక్షా లాంటిదని, సమయ పాలన పాటిస్తూ ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. రక్షణ సూత్రాలు పాటించడం ద్వారా మాత్రమే మెరుగైన ఉత్పత్తి సాధించడం జరుగుతుందన్నారు. ఇంటి వద్ద నుండే రక్షణతో విధులకు హాజరు కావాలని వారు అన్నారు. చేసే పనిలో చిన్న నిర్లక్షం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సిపిఆర్ చేసుకునే విధానాన్ని సులభతరంగా ఉద్యోగులకు అర్థమయ్యే విధంగా స్వయంగా చేసి వివరించారు. ఈ కార్యక్రమములో ఉద్యోగులు ప్రదర్శించిన నాటిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆనంతరం రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అలాగే ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సిహులు, టీం సభ్యులు అడిషనల్ మేనేజర్ ఎస్.కె..మిన్హజుద్దీన్, ఇఇ సోలార్ కార్పొరేట్ టి.వీరన్న, ఎస్ఎస్ఓ భూపాలపల్లి ఎల్.దయాకర్, అడిషనల్ మేనేజర్ ఎన్విర్మెంట్ కార్పొరేట్ ఏం.ప్రసాద్, మరియు డా॥ ఓ. వెంకటేశ్వర్లు, ఏం.మురళీకృష్ణ, ఏ.మహేశ్, ఏం.శ్రీకాంత్, ఎన్.అనిల్ కుమార్, ఓసిపి3 ప్రాజెక్టు అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓటుజీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, గని మేనేజర్ భారత్ కుమార్, గని రక్షణాధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఓసిపి3 గని మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర ఉద్యోగులు ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# మంథని నియోజకవర్గ అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలి

ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్ధన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటుపోయిందని ఆయన ప్రశ్నించారు. గత 40 ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ముత్తారం ఒడేడ్ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ.4 కోట్ల నిధులు మంజూరీ చేయలేకపోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కోరితే అరెస్టుల

◆ ఆర్ పి ల అరెస్టు హేమమైన చర్య





సుల్తానాబాద్,డిసెంబర్ 13(జనంసాక్షి) : తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా మెప్మా ముందు గోడు వెల్ల బోసుకునేందుకు హైదరాబాద్ వెళుతున్న తమను అరెస్టు చేయడం హేమమైన చర్య అని తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా సంఘం అధ్యక్షురాలు కావూరి శారద అన్నారు. శుక్రవారం హైదరాబాదు లోని మెప్మా కార్యాలయం ముందు తమ గోడు వెళ్ళబోసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్పీలు అందరం వెళుతున్న తమను పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదని ఏడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిత్యం మహిళా సంఘాలను పలోపేతం చేస్తూ అలాగే ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలలో పాల్గొంటూ వేటి చాకిరి చేస్తున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలకు మహిళలను సమీకరిస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ప్రభుత్వ అధికారుల కంటే ముందుంటున్నామని అయినా తమకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు తమకు సంబంధం లేని పనులను సైతం పురమాయిస్తున్నారని అన్నారు. తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను అందించాలని, అధికారుల వేధింపులు వెట్టిచాకిరి ఒత్తిడిని అరికట్టాలని, జీవో నెంబర్ 164 ప్రకారం వి ఎల్ ఆర్ శ్రీనిధి లోకల్ బాడీ నిధుల నుండి ఆర్పీలకు గౌరవేతనం ఇవ్వాలనే నిబంధనలను తొలగించి ఎస్ ఇ ఆర్ పి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థఅ వివో ఏ ల మాదిరిగా ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఆర్పీలు మరణిస్తే తమ కుటుంబాలకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్పి లకు కనీస గౌరవేతనం 20వేల రూపాయలు అందించాలని అన్నారు. వీటితోపాటు తమ న్యాయమైన ఏడు ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బ్రాహ్మణులపల్లి స్వర్ణలత, పొన్నం రాజకుమారి, షాహిదా సుల్తానా, తొర్రికొండ జమున, గరిగంటి సరోజన, బైరగొని స్వాతి, గెల్లు వసుధ, పొన్నం మంజుల, జి శ్రావణి, గుంటి రేణుక, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నారు.

# మార్కెట్ గౌరవ సభ్యురాలుగా గాజుల లక్ష్మి ప్రమాణస్వీకారం



సుల్తానాబాద్,డిసెంబర్ 13(జనంసాక్షి) :
సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌరవ సభ్యురాలుగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు శుక్రవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కార్యదర్శి మనోహర్ తో పాటు మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# డిసెంబర్ 17న జాబ్ మేళా నిర్వహణ

## - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు



పెద్దపల్లి,డిసెంబర్ 12 (జనంసాక్షి) :
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 17న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ సంస్థలో 20 ఫార్మసిస్ట్, 30 కష్టం సేల్స్ అసోసియేట్, 50 జూనియర్ అసిస్టెంట్, 15 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, సేల్స్ ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు ఫార్మసిస్టులకు , ఆడిట్ అసిస్టెంట్ (పెళ్ళి కాని వారు) 18 నుంచి 30 లోపు, జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోసియేట్లకు 18 నుంచి 28 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 17నఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310 323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# జిల్లా వైద్య - ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిశు మరణాల సమీక్ష కమిటీ సమావేశం



పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఇండియాలో 1000 సజీవ జననాలకు 25, తెలంగాణలో 23 కాగా మన జిల్లాలో 7 మంది శిశు మరణాలు జరుగుతున్నాయి అని అన్నారు. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నవంబర్ 2024 వరకు జరిగిన శిశు మరణాలు 35 నమోదు కాగా వాటిలో 6 శిశు మరణాల కేసులను ఎంపిక చేసి వాటి పైన సమీక్ష నిర్వహించడమైనది. వీటిలో నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, బరువుతక్కువగా పుట్టిన పిల్లలు, జ్వరం వచ్చి ఫిట్స్ తో చనిపోయిన పిల్లలు, ఉమ్మ నీరు మింగడం వలన చనిపోయిన పిల్లలు, కొందరు పాలు పట్టిన తరువాత తల్లి సరిగా భుజం పైన వేసుకొని శిశువును చేతితో తట్టకపోవడం వల్లన పొలిమారి పాలు శ్వాస నాళంలోకి పోవడం వలన చనిపోయారు. తల్లికి బి.పి. పెరగడం వలన చనిపోయిన శిశువులు, కావున గర్భిణికి సరియైన పోషణ అందిస్తూ, మానసికంగా ఆనందంగా ఉంచి బి.పి పెరగకుండా చూసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించాలి అని, శిశువులలో ఏమైనా ప్రమాద చిహ్నాలను గుర్తించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళె విదంగా ప్రోత్సాహించాలని, భవిష్యత్తులో జిల్లాలో పిల్లల మరణాలు తగ్గాలని వైద్యాధికారులను, ఎ.ఎన్.ఎం.లను, ఆశాలను ఆదేశించారు. ఈ సమావేశంలో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (సిహెచ్ అండ్ ఐ), మాతా శిశు కేంద్రం నుండి డా. శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్, డా. టి. రవిందర్, పిడియాట్రిషియన్, డా. స్రవంతి, గైనాకాలజిస్ట్, వి. పద్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన కోలనూర్, ఎలిగేడ్, రాఘవాపూర్, గద్దలపల్లి మరియు గర్రెపల్లి ల వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## గోపాల్పేట్ ఉన్నత పాఠశాలకు పలు సామాగ్రి కోసం లక్ష రూపాయలు వితరణ

నాగిరెడ్డిపేట,డిసెంబర్ 13 జనంసాక్షి.

విదేశాల్లో స్థిరపడ్డ తన సొంత ప్రాంతం పట్ల ప్రేమను సందీప్ కుమార్ ముత్యపు చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే మండలంలోని గోపాల్పేట్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పని చేస్తున్న శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు అమెరికాలోని మిన్నెసోట ప్రాంత తెలంగాణ అసోసియేషన్ (మాటా) డైరెక్టర్ సందీప్ కుమార్ను సంప్రదించి పరిస్థితి వివరించారు.దానితో సందీప్ కుమార్ పాఠశాల అభివృద్ధికై స్పందించారు.మాటా సంస్థ వారి ఆర్థికం సహకారంతో పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్,సైన్స్ మెటీరియల్,గ్రంథాలయ పుస్తకాలు,మేథక్స్ కిట్టు, సోషల్ మరియు గేమ్ మెటీరియల్ కోసం లక్ష రూపాయలు వితరణ చేశారు. విదేశాల్లో ఉండి మన ప్రాంతం విద్యార్థుల కోసం ఇంతటి సాయం అందించడం గొప్ప విషయమని ముత్యపు సందీప్ కుమార్ మానవత మనసు అందరికీ ఆదర్శమని పలువురు ఉపాధ్యాయులు కొనియాటారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం మాటా సంస్థకి,మాటా డైరెక్టర్ సందీప్ కుమార్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి,మాల్తుమ్మెద పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాజు,ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పకడ్బందీగా చేపట్టాలి

### ముత్తారం ఎంపీడీవో సురేష్

ముత్తారం డిసెంబర్ 13(జనంసాక్షి )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో దరఖాస్తుదారుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని ఎంపీడీవో సురేష్ అన్నారు.శుక్రవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సూచనలు అందజేశారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేవని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధించి పూర్తి సర్వే నిర్వహించి, వివరాలను యాప్ లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు.ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వేయర్ ను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీల అరెస్ట్



రాయికల్ డిసెంబర్13 (జనం సాక్షి):

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ మెప్మా కార్యాలయంలో దీక్షకు పిలుపునివ్వగా, హైదరాబాద్ కు వెళ్లిన రాయికల్ మెప్మా ఆర్పి లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ...ఏడు నెలల నుండి జీతాలు రావడంలేదని, జీతాలు తక్షణమే విడుదల చేయాలని,అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీలను అరికట్టాలని, ప్రభుత్వపరంగా నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇచ్చి,పిఆర్సి అమలు చేయాలని,ఆర్పీలకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఆర్పీలు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి 10 లక్షల బీమా ఇవ్వాలని,20వేల రూపాయల గౌరవ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ,వారిలో ఆర్థిక పురోగతి సాధించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని,అలాగే ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల సర్వేలలో సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని,ప్రభుత్వ కార్యక్రమాలకి మహిళలను సమీకరించడంలో,ప్రభుత్వ పథకాలకు అర్హులకు అందించడంలో గణనీయమైన బాధ్యతలను మోస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు అనిత,రమ్య, జయసుధ, సుమలత, భాగ్య,అనూష, జ్యోత్స్న,రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

## గూడులేని నిరుపేదల ఇండ్లు సర్వే కాంగ్రెస్



ముస్తాబాద్ డిసెంబర్ 13 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి సర్వే నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి , ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం అందరికీ ఇల్లు కట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు, నిరుపేదల కోసం పని చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

## సర్వే పనులను పరిశీలించిన ఎంపీడీవో

ముత్తారం డిసెంబర్ 13(జనంసాక్షి)

ముత్తారం మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను మండల అభివృద్ధి అధికారి సురేష్ శుక్రవారం రోజున పరిశీలించారు.ముత్తారం మండల కేంద్రంలో సర్వే జరుగుతున్న తీరును,సర్వే వివరాలను సిబ్బందిని ఎంపీడీవో సురేష్ అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ను ఎంపిక చేసేందుకు సర్వే జరుగుతున్నదని, ఈ సర్వే ను పకడ్బం దీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

### ◆ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 13 (జనంసాక్షి):

బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని జీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, డి.టి.రావు, జి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, డివైపియం వి.సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ లపై ఏసీబీ దాడులు నిర్వహించాలి

## ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న వారిని గుర్తించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (జనంసాక్షి):
అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తహసిల్దారులపై ఏసీబీ దాడులు నిర్వహించాలని ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నవారిని గుర్తించాలని,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తాసిల్దార్ల పై ఏసీబీ అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు సిపిఎం పార్టీ చేసిన ప్రచారంలో భాగంగా తమ దృష్టికి చాలా విషయాలు వచ్చాయని అందులో వివిధ గ్రామాలలో రాజకీయ నాయకులు పలుకుబడి గల వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, కుంటలు, చెరువుల భూమిని సైతం కబ్జాలు చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులకు రెవెన్యూ వివిధ మండలాల్లోని తాసిల్దారుడు కొందరు అధిక డబ్బులు తీసుకొని అసైన్మెంట్ భూములను సైతం పట్టా భూములుగా మార్చిన అధికారులు ఉన్నారని, ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించుకున్నారని ఏసీ అధికారులు గుర్తించి అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. దళితులు, పేద రైతులు తమ తండ్రుల పేరుపై ఉన్న అసైన్మెంట్ భూములను తమ పేరుపై మార్చాలని తాసిల్దార్ కార్యాలయల తిరుగుతున్న వారి పేర్లు మార్చడం లేదని, కొన్నిచోట్ల డబ్బులు తీసుకొని మార్చిన సంఘటనలు మా దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి అవినీతి తాసిల్దార్లను ప్రభుత్వమే గుర్తించాలని, బీద రైతు తాసిల్దార్ కార్యాలయానికి



వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నరాన్నారని. అలాంటిది ఏసీబీ కార్యాలయానికి వెళ్లి వారికి ఫిర్యాదు చేయాలంటే అమాయకులైన రైతులకు తెలియదన్నారు. కామారెడ్డి, ఉమ్మడి మాచారెడ్డి తదితర మండలాల్లో చాలా చోట్ల దేవాలయ, ప్రభుత్వ, కుంటలు చెరువుల శిఖం భూములను రాజకీయ నాయకులకు కొందరు తాసిల్దార్లు పట్ట భూములుగా మార్చి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. చాలాచోట్ల కుంటలను కబ్జాలు చేసి అక్కడ వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరాం, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గౌండ, అజయ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 14 (జనం సాక్షి బ్యూరో)**
జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన చెట్లపల్లి నాగరాజుకి కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 1,00,116/- రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు పులిషెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



గంభీరావుపేట డిసెంబర్ 13 (జనం సాక్షి): గంభీరావుపేట మండలంలోని నర్మల గ్రామ శివారులో ఏలాంటి అనుమతి పత్రాలు ,లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నర్మాల గ్రామానికి చెందిన నాయిని పరుశరాములు, తండ్రి మల్లయ్య వయస్సు40 సంవత్సరాలు, గొర్రె కిషోర్ , తండ్రి నరసయ్య వయస్సు35, వీళ్లను, అరెస్టు చేసి వారి యొక్క ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్కు పంపినట్టుగా ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని, చెప్పారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మహా ముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన గంగవేణి శ్రీనివాస్కు 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. శ్రీనివాస్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు

### ప్రతి ఒక్కరూ సహకరించాలి:ఎంపీడీవో లలిత

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి అని ఎంపీడీవో జీ. లలిత అన్నారు. శుక్రవారం మండలంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నుండి సర్వేయర్లు ఇండ్ల సర్వే కి వచ్చినప్పుడు గ్రామ ప్రజలు వారి యొక్క భూమి యొక్క పత్రాలు మరియు ఇతర ధ్రువీకరణ పత్రాలను వారికి ఇచ్చి సహకరించాలని కోరారు. దరఖాస్తుదారుల ప్రతి ఇంటికి వచ్చి సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, రామ్మోహన్, జంజర్ల అమల, ఆమీన భాను తదితరులు పాల్గొన్నారు.






## బోధన్ లో మెప్మా ఆర్పీల ముందస్తు అరెస్టు

బోధన్, డిసెంబర్ 13 ( జనంసాక్షి ) :
హైదరాబాద్ లో జరిగే ఆర్పిల నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బయలుదేరిన ఆర్పిలను బోధన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తమ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఆర్పిలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నామని అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్పీలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా సర్కారు స్పందించి మెప్మా ఆర్పీల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# బయాలజీ ఫోరం విజేతలకు బహుమతులు

బోధన్, డిసెంబర్ 13 ( జనంసాక్షి ) : తెలంగాణ బయాలజీ ఫోరం ఆధ్వర్యంలో బోధన్ మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జెసి బోధన్ లో శుక్రవారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించటం జరిగింది. దీనిలో విజేతలుగా ఇంగ్లీష్ మీడియం లో శ్రీజ ప్రథమ స్థానం ద్వితీయ స్థానంలో భవిత తెలుగు మీడియంలో సంయుక్త విజేతలుగా లావణ్య మరియు చంద్రశేఖర్ నిలిచారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, సీనియర్ ఉపాధ్యాయులు నగేష్ బాబు, బయాలజీ ఫోరం ప్రతినిధులు విద్యాసాగర్, రాము, భాస్కర్, వనిత, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఆదివరహస్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని స్వయంభూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహస్వామిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బి.రాజేంద్రతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కాంతారెడ్డి అదనపు కలెక్టర్ వేణు, జిల్లా సరఫరాల శాఖ అధికారి బి రాజేందర్ లకు ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంతారెడ్డి శాలువతో సత్కరించారు. ఆలయ పూజారి రామాంజనేయ స్వామి వారి వద్ద పూజలు చేయించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆదివారహస్వామి పెద్దపెల్లి జిల్లాలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని ఇక్కడి ప్రజలు చాలా అదృష్టవంతులని ఆయన అన్నారు. అలాగే ఆదివారా స్వామి వివరాలను ఈవో కాంత రెడ్డి నీ అడిగేది తెలుసుకున్నారు. ఆయన వెంట డిటి రాజేందర్, కోలేటి వేణు లతో పాటు తదితరులు ఉన్నారు.

## శబరిమలకు భారీ తగ్గింపుతో ప్రత్యేక బస్సు సౌకర్యం

### బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్

బోధన్, డిసెంబర్ 13 ( జనంసాక్షి ) :
అయ్యప్ప స్వామి భక్తులకు టిజిఎస్ఆర్టీసీ, నిజామాబాద్ రీజియన్ లోని నిజామాబాదు, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోల నుండి శబరిమలకు వెళ్ళే అయ్యప్ప స్వాములకు ఆర్టీసీ స్పెషల్ హైర్ బస్సులపై భారీ తగ్గింపుతో ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చిందని బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శబరిమలకు వెళ్ళే అయ్యప్ప స్వాములు ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకొని చౌకైన, సురక్షిత, సుఖవంతమైన ప్రయాణంతో అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని రీజినల్ మేనేజర్ టి జ్యోత్స్న కోరారు. ఈ మేరకు అయ్యప్ప స్వామి భక్తులకు కల్పించిన ప్రత్యేక ప్యాకేజీలను వివరించారు. బస్సుల్లో అందుబాటులో లేని పక్షంలో బస్సులో ఆడియో మరియు వీడియో పెట్టుకునే సౌకర్యాన్ని కల్పించబడిందన్నారు. శబరిమల కార్యకలాపాల కోసం బస్సుల్లో సీట్లు ఇవ్వకుండా ఇద్దరు వంట మనుషులు ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించబడిందన్నారు. శబరిమల బస్సుల్లో సీట్లు ఇవ్వకుండా ఇద్దరు మణికంఠలు (10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు) కూడా ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించబడిందన్నారు. ప్రయాణీకుల సామాను తీసుకువెళ్లడానికి ఒక అటెండెంట్ సీటు ఇవ్వకుండా ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించబడిందన్నారు. అందువల్ల శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములు బుకింగ్ కొరకై ఈ క్రింద తెలుపబడిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలని బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు. ఆర్మూర్ -73828 43133, 98495 00725 నిజామాబాదు - 99592 26022, 94911 05706 కామారెడ్డి - 73828 43747, బోధన్ 98495 00725, బాన్సువాడ 94911 0 5706 కాల్ చేయాలన్నారు.

# దేశస్థాయిలో పెద్దపల్లి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి

## తనను కలిసిన డిపిఓ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) :
రాబోయే కాలంలో పెద్దపల్లి జిల్లా కి ఎక్కువ అవార్డులు తీసుకువచ్చి దేశ స్థాయి లో పెద్దపల్లి జిల్లా కి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. పంచాయతీ అవార్డు లలో భాగంగా పెద్దపెల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ కి మహిళా స్నేహపూర్వక అవార్డులో భాగంగా దేశం లో 2వ ర్యాంక్ సాధించి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్, అధికార బృందం అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. కాగా శుక్రవారం హైద్రాబాద్ మినిస్టర్ క్వార్టర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, కమ్యూనికేషన్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, మంథని డిఎల్ పిఓ కొమ్మెర సతీష్ కుమార్, మంథని ఎంపీడీవో పూర్ణ చందర్, ఎంపీఓ శేషయ్య సూరి, జూలపల్లి ఎంపీఓ వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి, చిల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రాంకిశోర్, డిపిఎం రజాక్ మర్యాదపూర్వకము కలవడం కలిశారు. ఈ సందర్భంగామంత్రి శ్రీధర్ బాబు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ

ముస్తాబాద్ డిసెంబర్ 13 (జనంసాక్షి)
ముస్తాబాద్ మండలం తుర్కపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ నాగరాజు ఆధ్వర్యంలో కే జ్యోతి కి ,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 27500 రూపాయలు చెక్కు పంపిణీ చేయడం జరిగింది, సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ, ప్రతి గడపగడపకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తుందని అన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నరసయ్య, ఎల్లం నరసయ్య ,విజయ్, ఎల్లం ,నరేష్, కే దేవయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన ఎంపీడీవో



నాగిరెడ్డిపేట,డిసెంబర్ 13 జనం సాక్షి
మండలంలోని బంజారా తండా,ధర్మారెడ్డి గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో రెండవ రోజు ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఇంటింటికి పంచాయతీ కార్యదర్శులు తిరుగుతూ లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రభాకర్ చారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్ధిదారుల ఎంపికలో రేషన్ కార్డు,ఆధార్ కార్డు,కరెంట్ బిల్లు,పట్టా పాస్ బుక్,భూమి యజమాన్య పత్రం,పొజిషన్ సర్టిఫికెట్ వీటన్నిటిని లబ్ధిదారులు తప్పకుండా చూపించాలని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్,మమత ఉన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య



రాయికల్ డిసెంబర్13 (జనంసాక్షి): తేది 13/12/2024 రోజున రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన భుక్య మల్లీశ్వరి D/o బాపులాల్ , 20 స ST- లంబాడ అనునామే ఇష్టం లేని పెళ్లి చేసుకో లేక జీవితం పైన వ్యరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని తల్లి భుక్య కళ W/o బాపులాల్ , 40 స, ST- లంబాడ R/o ధర్మాజీపేట పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.




## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదానం

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య -విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,ఝాన్సి, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గానికి ఘన సన్మానం

తంగళ్ళపల్లి డిసెంబర్ 13 ( జనం సాక్షి).
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ పాలకవర్గం అధ్యక్షుడు సిరిపాక ప్రణయ్ కుమార్, ఉపాధ్యక్షులు కంకణాల రాజేష్, ప్రధాన కార్యదర్శి బర్ల బాలు, కోశాధికారి కలకుంట్ల శ్రీనాథ్ రావు, సహాయ కార్యదర్శి దాసరి పరుశరాములు, సంయుక్త కార్యదర్శి బర్ల యశ్పాల్ ఎస్ ఎస్ కేబుల్ యాజమాన్యం కూర అంజిరెడ్డి, పూర్మని రామ్ లింగారెడ్డి, మేనేజర్ ప్రశాంత్ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరంద్వారక ఫర్నిచర్ ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషరీస్ (ద్వారక ఫర్నిచర్) చేన్నమనేని ప్రశాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ లు కలిసి ఘనంగా సత్కరించారు. అలాగే పాలకవర్గానికి నరసింహస్వామి ఫోటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యులు దొంతుల ఆంజనేయులు, రంగు శ్యామ్, పరశురాములు, కలికోట చందు, సంతోష్, ప్రశాంత్, వినాయక ఫైబర్ నెట్ వర్క్ శ్రీకాంత్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.





## రైతులను ఉగ్రవాదులలా చూడడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి)
రైతులను ఉగ్రవాదులుగా చూడటం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమి కాదని,రైతులకు బేడీలు వేయటం సిగ్గు చేటని,రేవంత్ రెడ్డి పాలనకి, కెసిఆర్ పాలన కి తేడా ఏమీ లేదని,మారింది పాలకులు మాత్రమే పాలన కాదని, కెసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని, బిజెపి నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. లగచర్ల రైతులకు బేడీలు వేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులను ఉద్యమకారులుగా, రైతులను ఉగ్రవాదులలా చూడడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదనీ అన్నారు. లగచర్ల ఘటనలో అక్రమంగా అరెస్టయి జైల్లో ఉన్న గిరిజన రైతుకి గుండెనొప్పి రావడంతో, తనను ఆసుపత్రికి తీసు కెళ్ళేందుకు ఉగ్రవాదులకు వేసినట్టు బేడీలు వేసి తీసుకెళ్ళడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేణు, రవీందర్, రాజు,,రజినీ కాంత్, రాజేష్, రాజగోపాల్, సాయి, గోవర్ధన్, మహేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్తినుల ప్రతిభ








కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి)
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి విద్యార్థులు తెలంగాణ యూనివర్సిటీ పరిధి లో జరిగిన ఇంటర్ కళాశాల టోర్నమెంట్ లో సత్తా చాటారు. ఇందులో ఎం. ఎస్. డి. ఎస్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సి. హెచ్. వైష్ణవి డిస్కస్ త్రో లో గోల్డ్ మెడల్ సాధించింది. ఎం. బి. జడ్. సి. తృతీయ సంవత్సరం చదువుతున్న పి. శ్రీవిద్య జావేలిన్ త్రో లో సిల్వర్ మెడల్ సాధించింది. మరియు ఎం. ఎస్. డి. ఎస్. ప్రథమ సంవత్సరం చదువుతున్న అమృత సౌత్ జోన్ వాలీ బాల్ పోటీకి ఎంపికయ్యింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ ఉదయిని, డా. శ్రావణి మరియు ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# జూలపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఐపీఎస్. (ఐజి)

**◆ జూలపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్**

**◆గతం లో కన్నా నేరాల శాతం తగ్గుముఖం**

**◆పోలీస్ స్టేషన్ కు వచ్చే బాదితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, సమస్యలు త్వరితగతిన పరిష్కారించాలి**

పెద్దపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ తో కలిసి గురువారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా వచ్చిన పోలీసు కానిస్టేబుల్ లను తక్కువ ఫోర్స్ ఉన్న పోలీస్ స్టేషన్ లకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు లేవు, నేరాలు కూడా గతం లో కంటే తగ్గడం జరిగింద అన్నారు.రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని,స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ నరేష్ ఉన్నారు.









## డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఉచిత పంపిణీ

సుల్తానాబాద్,డిసెంబర్ 13(జనంసాక్షి) :

సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తయారుచేసిన డిగ్రీ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ నోట్స్ ను శుక్రవారం, శ్రీవాణి డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడానికి సాగర్ అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి ఈ నోట్స్ ఉపయోగపడుతుంది అని తెలిపారు. మా హమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా దీనిని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ప్రతి కళాశాలలో ఉచితంగా అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా రావడం జరిగింది. అదేవిధంగా దూరప్రాంత విద్యార్థులు ఎవరైనా ఈ నోట్స్ ను పొందుటకు 8885549467 కి వాట్సాప్ ద్వారా అభ్యర్థిస్తే వారికి పిడిఎఫ్ రూపంలో పంపించడం జరుగుతుందని తెలియజేశారు.



## రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడండి

**- ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించిన ఏవో సందీప్ కిషన్**

కోనరావుపేట(జనంసాక్షి):

రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని ఏవో సందీప్ కిషన్ ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎరువులను ఎక్కువ రేట్లకు విక్రయించొద్దని, రైతులను ఇబ్బందిపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మార్క్‌ఫెడ్‌తో మాట్లాడి సుమారు 17,500 ఎకరాలకు సరిపడా ఎరువులను సమకూర్చుతామని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఫర్టిలైజర్ షాప్ డీలర్లు అందరు పాల్గొన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని గుర్తించి శిక్షించాలి..

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య**

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 13, (జనంసాక్షి):



గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామ సమీపంలో శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30వ తేదిన గోరంటాల గ్రామ సమీపంలో 65లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేసే శిలా ఫలకానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేయడం జరిగింద న్నారు. గిట్టని వ్యక్తులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనిని ఓర్వలేక ఈ శిలాఫలకానికి గురువారం తెల్లవారుజామున ధ్వంసం చేసినట్లు తెలిపారు. గతంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామ సమీపంలో ఫిబ్రవరి 9వ తేదిన ప్రజా ప్రాంగణం శిలాఫలకాన్ని ద్వంసం చేశారని అన్నారు. పోలీసులు తక్షణం నిందితులను గుర్తించి చట్టపరంగా శిక్షించాలన్నారు. నిందితులను పట్టుకోకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కక్షలు పెరగడానికి అవకాశం ఉందన్నారు. నేరుస్తులు ఏ స్థాయిలో ఉన్న కేసు నమోదు చేసి జైలుకు పంపాలని నర్సయ్య అన్నారు.

## వృత్తి నిబద్దత గల ఉపాధ్యాయుడు సస్పెండ్ కావడం చాల బాధకరం..

**స్వేరోస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మారుపాక రాజు**

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 13, (జనంసాక్షి):



వృత్తి నిబద్ధత – సామాజిక బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్ కావడం చాల బాధకరమని స్వేరోస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మారుపాక రాజు విచారం వ్యక్తం చేశాడు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మారుపాక రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే అనేక మంది పేద, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ విద్యను అందించారు. ఆంగ్లమంటే భయపడే విద్యార్థులకు ఆంగ్ల విద్య పట్ల భయాన్ని పోగొట్టి ఆంగ్లాన్ని అవలీలగా నేర్చుకొని నిర్భయంగా మాట్లాడే విధంగా తాయరు చేసి, అన్ని రకాల కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధం చేస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు లింగాల రాజు అన్నారు. పేద ప్రజలకు తన దయా హృదయంతో సేవలు అందిస్తూ, ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలుస్తూ, ఆదరిస్తూ ఆ విషయాలు ఎవరికి, బయటకు చెప్పుకోని ఒక నిరాడంబర వ్యక్తి రాజు అన్నారు. వందల పుస్తకాలు చదివి, సామాజిక జ్ఞానం అందించాలనే ఆశయం, ధ్యేయం పెట్టుకున్నవాడన్నారు. దేశ, విదేశాల్లో సైతం ఆంగ్లంలో మాట్లాడి మెప్పించిన ఘనతతో మన దేశానికి వచ్చిన విదేశాల వ్యక్తులు మాట్లాడిన ఆంగ్ల మాటలను తెలుగులో తర్జుమా చేసి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పిన ఆంగ్ల విద్యాధికుడు ఈ ఉపాధ్యాయుడు అన్నారు. వృత్తి పరంగా జిల్లాలో, రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తూ మండల, జిల్లా, రాష్ట్ర, దేశ, విదేశాల్లో సైతం ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడిగా ఎన్నో అవార్డులు అందుకున్న నిజమైన, నిఖార్సైన ఆంగ్ల ఉపాధ్యాయుడని అలాంటి గొప్ప ఉపాధ్యాయుడు విధుల నుండి సస్పెండ్ కావడం చాల బాధకరమని, ఉపాధ్యాయ లోకం మొత్తం సంఘాలకతీతంగా లింగాల రాజుకు అండగా నిలవాలని మారుపాక రాజు కోరారు.

## నియమాకం

**బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్, రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులుగా పోలాస నరేందర్**



వేములవాడ(జనంసాక్షి):

కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్, రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడిగా,రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు శుక్రవారం మున్నూరు కాపు సత్రంలో సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య నియామక పత్రాన్ని పోలాస నరేందర్‌కి అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సంఘం పక్షాన జిల్లా ,పట్టణ,మండల,గ్రామాల కమిటీలను వేయు బాధ్యతలను అప్పగించడం జరిగిందని,బీసీల ఐక్యత కొరకు ,బీసీల సంక్షేమం కొరకు,బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి పరంగా కృషిచేయాలని రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ,తనను నియమించిన సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్యకి అలాగే నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కూలసంఘాల నాయకులు, మారం కుమార్, ఇప్పపూల అజయ్,కొండ కనుకయ్య , మైలారము రాము,కూరగాయల కొమురయ్య,ఇల్లందుల వెంకటేశం, సిహెచ్ .రామస్వామి గౌడ్, తుపుకారి సత్తయ్య, దువ్వాక గంగాధర్,సాగరం రాజు, ఉయ్యాల భూమయ్య,కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్, కత్తురోజు జ్ఞానేశ్వర్,దురిషెట్టి నాగరాజు,కూర రవీందర్ ,మ్యాన రాజేష్, చింతలటానం దేవయ్య,ఉప్పుల భూమయ్య,గోనెల సత్తయ్య గౌడ్,ఎన్నం ఎల్లయ్య,పిట్టల అంజి, ఓన్నారపు దేవయ్య,శ్రీధర్ లతో పాటు పలువురు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సీ.ఎం.ఆర్.ఎఫ్ అండ్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సి ఎచ్ విజయరమణ రావు

పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ . కే గార్డెన్స్ లో శుక్రవారం పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి సంబంధించిన 72 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు (?72,01,052) 72 లక్షల 1 వెయ్యి 52 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 664 మంది లబ్ధిదారులకు ?1.54 కోట్ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గాయత్రి విద్యానికేతన్ కి ప్రథమ స్థానం

- రాష్ట్ర స్థాయికి ఎంపిక

పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
ఈ నెల 11 వ తేదీ నుండి 13 వరకు (ఎన్ టి పి సి) లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినిలు నూర్ ఫాతిమా మరియు అమీమా తహరీమ్ లు వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశంలో భాగంగా ప్రొడ్యూసింగ్ ఎలక్ట్రిసిటీ ఫ్రమ్ వేస్ట్ మెటీరియల్ అనే ఉప అంశం పైన చేసిన ప్రయోగం జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రదర్శనను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష మరియు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించారు. జిల్లా విద్యాధికారి మాధవి విద్యార్థినీలను అభినందించి వారికి జ్ఞాపిక ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ మరియు గైడ్ టీచర్స్ సదానందం, శ్రీనివాస్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



## పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి


- గ్రూప్ 2 పరీక్షల జిల్లా నోడల్ అధికారి జే.అరుణ శ్రీ
- డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ



పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షల హూ నిర్వహించాలని గ్రూప్ 2 పరీక్షల జిల్లా నోడల్ అధికారి జే.అరుణ శ్రీ అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి గ్రూప్ -2 పరీక్షా ఏర్పాట్ల పై గ్రూప్ 2 పరీక్షల జిల్లా నోడల్ అధికారి జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.గ్రూప్ 2 పరీక్షల జిల్లా నోడల్ అధికారి జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.మన జిల్లాలో 9 వేల 18 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 18 పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రశ్న పత్రాల స్టోరేజ్ గా పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల సక్రమంగా నిర్వహించేందుకు 18 పరీక్ష కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్ గా లక్ష్మీ నర్సయ్యను నియమించడం జరిగిందని అన్నారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష కేంద్రాన్ని వదిలి ఎవరూ వెళ్ళకూడదని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని , పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్ పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు.ఎస్కార్ట్ లేకుండా ప్రశ్నాపత్రాలు వస్తే పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తీసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. పోలీస్ బందోబస్తు తోనే ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ప్రతాప్, రీజనల్ కోఆర్డినేటర్ లక్ష్మీ నరసయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ప్రకాష్, అబ్జర్వర్లు ఫ్లయింగ్ స్క్వాడ్, చీఫ్ సూపరింటెండెంట్ లు , తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య

- బాలకార్మిక వ్యవస్థ వెట్టి చాకిరీ నిర్మూలన
- కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయం
- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్.(ఐ జి)




పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
ఇటుక బట్టిల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్., ఐజి ఆధ్వర్యంలో శుక్రవారం బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టీలలో పలక బలపం పట్టవల్సిన చిట్టి చేతులు ఇటుక బట్టీలలో తల్లితండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడడంతో పాటు వారి పిల్లలను కార్మికులుగా మార్చవద్దని ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాల్సిందేనని ముఖ్య ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూములను పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.... వలస కార్మికులు బతుకు దెరువు కోసం స్వరాష్ట్రం వదిలి వేలాది కిలోమీటర్ల దూరం వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారి పిల్లలు సైతం వారి చెంతనే ఉంటూ భవిష్యత్తు కార్మికులుగా మారుతున్నారు. వలస కార్మికులు పొట్ట కోటి కోసం స్వరాష్ట్రం వదిలి ఇటుక బట్టీ లలో పని చేసేందుకు వచ్చారని, కార్మికులతో పాటు వారి పిల్లలు విద్యాభ్యాసం మాని బట్టిల్లో పని చేయడం సరికాదన్నారు. వారికి బంగారు భవిష్యత్తు ఉండాలని యజమానులతో మాట్లాడి కార్పొరేట్ స్థాయి విద్య అందించాలని పాఠశాలలు ప్రారంభించామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ శాఖ నుండి తమ వంతు సహకారం అందిస్తామని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలని సదుద్దేశంతో ప్రైవేటు పాఠశాలల మాదిరిగా ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. ఇక్కడ 70 మంది పిల్లలు ఉన్నారు వాళ్లకి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా భాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ఇటుక బట్టిలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేసేలా చూస్తాం అని తెలిపారు. విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేయాలని పెద్దయ్యాక ఏమవుతారు అని పిల్లలు అడగగా పోలీస్ అని చెప్పారు వాళ్ళ యొక్క ఆకాంక్షలు నెరవేరాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి అనిల్, బసంత్ నగర్ ఎస్సై స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని (టి ఎఫ్ ఐ డి సి)నిధుల ద్వార త్వరలో ప్రారంభం కానున్న పనులను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కొరకు నెల రోజుల క్రితం 30 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేసుకుని పనులు మొదలు పెట్టడం జరిగిందని 9 ప్యాకేజీలకు గాను 7 ప్యాకేజీల పనులు మొదలు పెట్టడం జరిగిందని ఈనెల 4వ తేదీన పెద్దపెల్లి పట్టణానికివిచ్చేసినటువంటి ముఖ్యమంత్రివర్యులు ఏనుమల రేవంత్ రెడ్డి పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా 4 ఎకరాల స్థలంలో నాలుగు కోట్ల రూపాయలతో పార్కు ఏర్పాటు చేసుకోవడం మిగతా 11 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, మురికి కాలువలు మరియు ఇతరత్రా పనులను చేసుకోవడం జరుగుతుంది అని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రానున్న ఆరు నెలల్లో మరో 45 కోట్ల రూపాయల తో పనులు చేయుటకు అనుమతులు తీసుకోవడం జరిగిందని పెద్దపల్లి పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు,జెండా చౌరస్తా జెండా నుండి మజీద్ వరకు అలాగే జెండా నుండి సుభాష్ విగ్రహం వరకు 75 లక్షల రూపాయలతో 40 ఫీట్లతో బిటి రోడ్డు పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు అందులో భాగంగానే శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్



ఏఈ కౌన్సిలర్లతో కలిసి రోడ్డు వెడల్పు స్థలాలను పరిశీలించడం జరిగిందని అన్నారు .పెద్దపల్లి పట్టణ ప్రజలకు వారి అనుకూలంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు మరియు మురికి కాలువలు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలు సహకరించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్లు నూగిల్ల మల్లన్న,భూతగడ్డ సంపత్,పాగల సోని శ్రీకాంత్,మున్సిపల్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మరియు మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచుల రిలే నిరాహార దీక్ష

పెద్దపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి) :
కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాజా మాజీ సర్పంచుల జేఏసి జిల్లా అధ్యక్షులు జోగు లక్ష్మి రాజ0 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ రోజు రిలే నిరాహారదీక్షకి మద్దతు ఇస్తూ, సంఘీభావం తెలిపినా రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్, పెద్దపల్లి జిల్లా జేఏసి అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీలోగా సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించని యడల 27వ తేదీన హైదరాబాద్ అమరవీరుల స్థూపం వద్ద ఆమరణ నిరాహారదీక్ష యోచనలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లా తాజా మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# హామీలకు కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే విజయరమణారావు..

సుల్తానాబాద్,డిసెంబర్ 13(జనంసాక్షి) :
రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని సుల్తానాబాద్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం, 52 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత కెసిఆర్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని అన్నారు. ఒకవైపు వారు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దూసుకు వెళ్తోందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఇందులో ఎలాంటి సంశయం అక్కరలేదని విజ్ఞప్తి చేశారు. కావాలని ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని వివరించారు. ఎన్నడూ లేని విధంగా సుల్తానాబాద్ అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం



చేశారు. రానున్న రెండు సంవత్సరాల్లో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. అలాగే రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు రూ.12.50 కోట్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాన్ని నెలకొల్పనున్నట్టు తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ పల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున అక్కడ 25 ఎకరాల్లో రూ. 130 కోట్లతో ఇట్టి విద్యాలయం ను నిర్మించనున్నట్టు చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మధు సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శనరావు,పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పల్లె దంత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్

సుల్తానాబాద్,డిసెంబర్ 13 (జనంసాక్షి) :
పల్లె దంత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటే టి సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు.




సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు ఉచిత పల్లె దంత సేవా కార్యక్రమంలో భాగంగా దంత వైద్యంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత దంత వైద్య శిబిరానికి సుల్తానాబాద్ మండల పరిసర ప్రాంత ప్రజలు తమ దంత సమస్యల చికిత్సతో పాటు దంతాల రక్షణ కొరకు అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు,టీడిఎస్ఏ అధ్యక్షులు బాలుసాని మణిదిప్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, డిసెంబర్ 13(జనంసాక్షి) : మండలంలోని దాదాపు 52 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్



లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రానున్న రోజులలో సుల్తానాబాద్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా, మహిళల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. బైపాస్ రోడ్డు తో పాటు సిసి రోడ్లు నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ, రాజమల్లు, ఎంపీడీవో దివ్యదర్శనరావు, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు కల్లేపల్లి జానీ, చక్రధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో 5 రోజుల హిందీ అనువాద కార్యక్రమాలు..

### - ఆర్ఈడీ కేదార్ రంజన్ పాండు..

గోదావరిఖని, జనంసాక్షి:
సెంట్రల్ ట్రాన్స్‌లేషన్ బ్యూరోచే 5-రోజుల హిందీ అనువాద కార్యక్రమాలు ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ఈడీ) కేదార్ రంజన్ పాండు 9న ప్రారంభించారు.(సౌత్) హెచ్ఆర్ హెడ్ బిజోయ్‌కుమార్ సిక్దార్ ప్రారంభోత్సవం సందర్భంగా ఉన్నారు.కేదార్ రంజన్ పాండు అంతరాలను తొలగించి, కమ్యూనికేషన్‌ను పెంపొందించే ఏకీకృత భాషగా హిందీ ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. కార్యాలయంలో తన పాత్రను బలోపేతం చేయడానికి అధికారిక పనిలో హిందీని తరచుగా ఉపయోగించడం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.శుక్రవారం ఎకె త్రిపాఠి రామగుండం కార్యక్రమం ముగింపు జరిగింది.ఎకె త్రిపాఠి తన ప్రసంగంలో పాల్గొన్న వారందరినీ హిందీని ప్రోత్సహించమని ప్రోత్సహించారు.శిక్షణ ప్రాథమిక లక్ష్యం అధికారిక కమ్యూనికేషన్‌లో హిందీ రాజ్‌భాష వినియోగాన్ని ప్రోత్సహించడం.పాల్గొనేవారి అనువాద నైపుణ్యాలను మెరుగుపరచు కోవాలన్నారు.లేఖా సరిన్ అసిస్టెంట్ డైరెక్టర్,జాన్వారియస్ తిర్కి అసిస్టెంట్ డైరెక్టర్ శిక్షణా సమావేశాలను నిర్వహించారు. అక్కడ వారు హిందీ అనువాదం,భాషా ప్రావీణ్యం, వివిధ అంశాలలో పాల్గొనేవారికి మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ల పంపిణీతో కార్యక్రమం ముగిసింది.

## టీజిపిఈటీఏ నూతన కార్యవర్గం ఎన్నిక

వేములవాడ(జనంసాక్షి):
తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అసోసియేషన్ (టీజిపిఈటీఏ) రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని మున్నూరుకాపు కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా దుప్పటి రవికుమార్ ,ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా తడకల శ్యాంసుందర్ ,ఉపాధ్యక్షులుగా ఎస్.రాజు,దానినరేష్, సంధ్యారాణిజాయింట్ సెక్రటరీలుగా ఎ.రాజశేఖర్, కె.రజితరెడ్డి, జి.రాధారాణి కార్యదర్శులుగా బి. పర్శారాములు, రమేష్, దీపరాణి ఎన్ను కున్నారు. కార్యవర్గ సభ్యులుగా కె.శ్రీనివాస్,ఎల్.విజయ,సి హెచ్, భానురేఖ,పి.సుజాత,దివ్య,పి. అనిత, వనిత,సునంద,స్రవంతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



# ఎన్టీపీసీలో 5 రోజుల హిందీ అనువాద కార్యక్రమాలు..

## ఆర్ఈడీ కేదార్ రంజన్ పాండు..

గోదావరిఖని, జనంసాక్షి:

సెంట్రల్ ట్రాన్స్‌లేషన్ బ్యూరోచే 5-రోజుల హిందీ అనువాద కార్యక్రమాలు ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ఈడీ) కేదార్ రంజన్ పాండు 9న ప్రారంభించారు.(సౌత్) హెచ్ఆర్ హెడ్ బిజోయ్‌కుమార్ సిక్దార్ ప్రారంభోత్సవం సందర్భంగా ఉన్నారు. కేదార్ రంజన్ పాండు అంతరాలను తొలగించి, కమ్యూనికేషన్‌ను పెంపొందించే ఏకీకృత భాషగా హిందీ ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. కార్యాలయంలో తన పాత్రను బలోపేతం చేయడానికి అధికారిక పనిలో హిందీని తరచుగా ఉపయోగించడం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. శుక్రవారం ఎకె త్రిపాఠి రామగుండం కార్యక్రమం ముగింపు జరిగింది. ఎకె త్రిపాఠి తన ప్రసంగంలో పాల్గొన్న వారందరినీ హిందీని ప్రోత్సహించమని ప్రోత్సహించారు. శిక్షణ ప్రాథమిక లక్ష్యం అధికారిక కమ్యూనికేషన్‌లో హిందీ రాజ్‌భాష వినియోగాన్ని ప్రోత్సహించడం. పాల్గొనేవారి అనువాద నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. లేఖా సరిన్ అసిస్టెంట్ డైరెక్టర్, జాన్వారియస్ తిర్కి అసిస్టెంట్ డైరెక్టర్ శిక్షణా సమావేశాలను నిర్వహించారు. అక్కడ వారు హిందీ అనువాదం, భాషా ప్రావీణ్యం, వివిధ అంశాలలో పాల్గొనేవారికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ల పంపిణీతో కార్యక్రమం ముగిసింది.











# బలవంతపు బదిలీలు వ్యతిరేకిస్తూ..

- విధులు బహిష్కరించిన సింగరేణి కాంట్రాక్టు కార్మికులు..
- దిగివచ్చిన యాజమాన్యం..ఆగిన బదిలీలు..

గోదావరిఖని, జనంసాక్షి:

సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల చిన్నచిన్న తప్పిదాల వలన కార్మికులను ట్రాన్స్ఫర్లు చేయాలని నిర్ణయించి జో న్ కు నలుగురు చొప్పున బదిలీ చేస్తామని యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్జీ.1. డివిజన్ పరిధిలోని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించి జీఎం ఆఫీస్‌కు రావడం జరిగింది. శుక్రవారం కార్మిక సంఘాల నాయకులతో జీఎం జరిపిన చర్చల అనంతరం కాంట్రాక్టు కార్మికుల బదిలీలను నిలిపివేయడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి రిమార్కులు లేకుండా కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించుకోవాలని పని ప్రదేశాల్లో ఏమైనా సమస్యలు ఉంటే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఆర్జీ.1.జీఎం లలిత్‌కుమార్ కాంట్రాక్టు కార్మికులకు సూచించడం జరిగింది. అదేవిధంగా కార్మిక సంఘాల నాయకులు హెచ్ఎంఎస్ నుండి రియాజ్ హమ్మద్, సి ఐ టి యు నుండి రాజిరెడ్డి, ఐఎఫ్టీయు నుండి ఏ వెంకన్న, ఈ.నరేష్, బి.అశోక్ కార్మిక సంఘాల నాయకులు అప్పారావు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల వేధింపులు మానుకోవాలని చీటికి మాటికి కార్మికులను వేధింపులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా యాజమాన్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. యాజమాన్యం వీటి పైన సానుకూలంగా స్పందించి భవిష్యత్తులో ఇలాంటివీ జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోట వేణు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ(జనంసాక్షి):

క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 36 వ ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జెండా ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నూకలమర్రి గ్రామంలో నిర్వహించడం అభినందనీయమన్నారు .మన ప్రాంతంలో కబడ్డీ, వాలీబాల్ అంటే నూకలమర్రి, సనుగుల, రుద్రంగి గ్రామాలు గుర్తొస్తాయని అన్నారు. క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గతంలో చిన్ననాడు రుద్రంగిలో జరిగిన కబడ్డీ పోటీలలో లైన్ పోసే వాడినని ఆనాటి రోజులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీఎం కప్ ద్వారా క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనే వేదికలుగా క్రీడా పోటీలు నిలుస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బిజెపి నాయకులు వికాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, డైరెక్టర్ పాలకుర్తి పరశు రాములు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ రావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముసుకు మల్లారెడ్డి ,బొడ్డు రాములు, సంఘస్వామి , మాజీ సర్పంచులు ఆడ్డిక జైపాల్ రెడ్డి, పిట్టల వెంకటేష్ ,మల్లేశం, సామినేని బాలు, అంజనీ కుమార్ ,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు..



# పురుగుల మందు త్రాగి ఆత్మహత్య:

రాయికల్ డిసెంబర్ (జనం సాక్షి):

తేది 12/12/2024 రోజున మధ్యానం 03:00 గ సమయం లో రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప రాజలింగం %ూ/శీ% బుచ్చిరాజం , 63 సంవత్సరాలు గొనె కాపు ,అనునతడు భూమి త్రోవ్వ విషయం పరిష్కారం అవ్వట్లేదనే మనస్తప%శీ%తో అదే భూమి వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేస్కున్నాడు అని భార్య ఇప్ప కనుకవ్వ %ఃు/శీ% రాజలింగం , 60 స, గొనె కాపు %=/శీ% వీరాపూర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

# ఆర్పీలు వేతనాల కోసం పోరాడితే అరెస్టులా..

- మెప్మా ఆర్పీలను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం..
- ఆర్పీలు లేకుంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవు..
- ప్రభుత్వాన్ని నిలదీసిన మద్దెల దినేష్ ..

గోదావరిఖని, జనంసాక్షి:

మెప్మా ఆర్పీలకు గత ఆరు నెలల నుండి వేతనాలు రాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా మెప్మా కార్యాలయం ముట్టడికి బయలుదేరిన పెద్దపల్లి జిల్లా ఆర్పీలను కరీంనగర్ దగ్గర పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం.ఏ. గౌస్ అర్పీ మహిళల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, పోలీసులు మహిళ లని చూడకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని వారు అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల పథకాలు ప్రవేశపెడితే అట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు ఆర్పీలు కష్టపడుతూ అనేక కష్టనష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రతి పథకం ప్రజలకు చెందేలా, ప్రజలకు తెలిసేలా అహర్నిశలు కృషి చేసేది ఆర్పీలు మాత్రమేనని వారన్నారు. ఆర్పిలకు గత ఆరు నెలల నుండి వేతనాలు రాక అన్ని రకాలుగా కుటుంబ పోషణ భారంగా మారుతున్న తరుణంలో మా వేతనాలు మాకు ఇవ్వండి అని రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మెప్మా కార్యాలయం ముట్టడిలో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మెప్మా విభాగం ఆర్పిలు పెద్ద ఎత్తున హైద్రాబాద్ కు వెళుతున్న సందర్భంగా కరీంనగర్ దగ్గర టోల్గేట్ ప్రాంతంలో అక్రమంగా పోలీసులు అడ్డుకొని నానా రకాలుగా ఇబ్బందులు పెడుతూ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రైవేట్ కమ్యూనిటీ హాల్లో ఉంచి కనీసం మంచినీటి సౌకర్యం, భోజనాలు కూడా ఏర్పాటు చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్య అని వారు ఆరోపించారు. అహర్నిశలు ఆర్పీలు కష్టపడుతూ పనిచేస్తున్నవారు కొంతమందికి అనారోగ్యాలు మరియు షుగర్లు, బీపీలు ఉన్నప్పటికీ కనీసం వారి వయసు రీత్య కూడా చూడకుండా అక్రమ అరెస్టులు చేసి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని తక్షణమే ఆర్పీల ఖాతాలలో తమ పెండింగ్ వేతనాలు వేయాలని అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్పీలు చేస్తున్న కష్టాన్ని చూసి ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు పెంచాల్సింది పోయి చేస్తున్న పనికి వేతనాలు ఇవ్వాలని ప్రశ్నించి పోరాడుతుంటే అక్రమంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని వారు హెచ్చరించారు ఆర్పీలు లేకుంటే ప్రభుత్వ పథకాలే లేవని ప్రజల్లోకి చేరయని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అర్పిలకు నిరంతరం డిహెచ్పిఎస్, ఎఐటియూసి అండగా ఉంటుందని వారన్నారు.



# ధాన్యం కొనుగోళ్ల చెల్లింపులో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానం

## జిల్లా అదనపు కలెక్టర్ వేణు




మంథని, (జనంసాక్షి) : తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రైతులకు ధాన్యం కొనుగోళ్ళ చెల్లింపులో మొదటి స్థానంలో ఉందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 40 వేల 451 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో సన్న రకం 1 లక్ష,79 వేల 598 మెట్రిక్ టన్నులు, అలాగే 60 వేల82 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 555 కోట్ల 80 లక్షల రూపాయలు వరి ధాన్యం కొనుగోలు చేయగా అందులో 508 కోట్ల 91 లక్షల రూపాయలు 91 శాతం రైతులకు చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. రైతులకు 75 కోట్ల 82 లక్షల బోనస్ రాగా 63 కోట్ల 52 లక్షల రూపాయల 94 వేల రూపాయలు అనగా 83 శాతం చెల్లింపు జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బి. రాజేందర్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ కవితను కలిసిన బోధన్ బీఆర్ఎస్ నాయకులు

బోధన్, డిసెంబర్ 13 ( జనంసాక్షి ) : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా శాసనమండలి సభ్యురాలు కవితక్కను శుక్రవారం బోధన్ మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షులు ధర్మయ్య గారి సంజీవ్ కుమార్, బోధన్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు భవానీపేట్ శ్రీనివాస్, జాగృతి నాయకులు అల్లాడి దేవా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాకీర్ పటేల్, కొప్పర్తి రాములు, పెంటాకలాన్ రవి, సంగం రాములు, సృజన్ కుమార్ పటేల్ తదితరులు ఉన్నారు .

# బిజెపి బూత్ అధ్యక్షుల నియామకం





శంకరపట్నం డిసెంబర్ 13 జనం సాక్షి: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేటలో బీజేపీ మండల అధ్యక్షులు ఎనుగుల అనీల్ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 82వ బూత్ అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రోడ్డ స్వామి, 83వ బూత్ అధ్యక్షుడిగా గోపి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కారంకంటి కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన మోర్చ అధ్యక్షులుగా మెడిశెట్టి రాకేష్, గుర్రం పవన్ కుమార్, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, కర్రే శ్రీనివాస్, లభార్ధి ప్రముఖులుగా బైరి రాజు, ఆడెపు శ్రీధర్, కార్యక్రమ ప్రముఖులుగా ఆడెపు శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, మన్ కీ బాత్ ప్రముఖులుగా అంకతి కుమారస్వామి, సుంక రాజేష్, సోషల్ మీడియా ప్రముఖులుగా గుర్రం విష్ణు, పోల్కం శ్రీరాం, కీఓటర్ ప్రముఖులుగా మొల్గూరి రాజు, చింతం సంతోష్, సామాజిక వర్గ ప్రముఖులుగా ఎనుగుల రాజయ్య, బొజ్జ సుమన్, కార్యవర్గ సభ్యులుగా గుర్రం సాగర్, నాంపెల్లి అజయ్, మంద రాజు, ఆడెపు బాల రాజు, వనపర్తి ప్రభాకర్, గంపల బాలరాజు, పాలేటి హరీష్, ఏనుగుల రాజకుమార్, కస్తూరి మోహన్, కేంసారపు ప్రశాంత్, గుర్రం చందు, సుంక రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజా పాషా, శక్తి కేంద్రం ఇన్చార్జి రాసమల శ్రీనివాస్, నాయకులు గుర్రం సంతోష్, మెడిశెట్టి రాజేష్, జన్నారం శ్రావణ్, వనపర్తి రాజేష్, మెడిశెట్టి చంద్రయ్య, తోట అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్లో మరమ్మత్తు.. సరఫరాకు అంతరాయం



చిగురుమామిడి, డిసెంబర్ 13(జనం సాక్షి) చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, ముల్కనూర్, నవాబ్ పేట, ఇందుర్తి మరియు రేకొండ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తు పనులు జరుగుతుండడం వల్ల శనివారం రోజున ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, కావున వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సిబ్బందికి సహకరించాలని మండల విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## చెక్కుల పంపిణీ

శంకరపట్నం డిసెంబర్ 13 జనం సాక్షి: కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతువేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేశం, టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గండికోట రవి, మెట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టె మధు, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, మొలంగూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్, కన్నాపూర్ మాజీ ఉపసర్పంచ్ అడితం కుమారస్వామి, ఆముదాలపల్లి మాజీ ఉపసర్పంచ్ జంపయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.




# కమీషనరేట్ పరిధిలోని గ్రూప్

**-IIపరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు..**

**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్..**

**- గ్రూప్ - II పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు..**

**- కమీషనరేట్ పరిధిలో 66 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 23,969 మంది అభ్యర్థులు..**



గోదావరిఖని, జనం సాక్షి: ఈ నెల 15,16 తేదీలలో టీఎస్పీఎస్ సీ ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-%××% పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సుర‌క్షా సంహిత) అమలులో వుంటుందని ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 మరియు 16 తారీఖులలో రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా మొత్తం 23,969 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని అందులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలలో 9018, మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 48 పరీక్షా కేంద్రాలలో 14,951 మంది హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-%××% పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 300 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బీఎన్ ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.